# మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
సోమవారం | 28 | జూలై | 2025 | పేజీలు: 4


## పేదలకు ఐస్ క్రీమ్ వితరణ


2 లో

# త్వరలో మంగినపూడి బీచ్‌ని అభివృద్ధి చేస్తాం




వివరాలు మెయిన్ లో


4 లో

-మచిలీపట్నం, మనం న్యూస్

## యధావిధిగా పిజిఆర్ఎస్ ప్రోగ్రాం


4 లో

## దుర్గమ్మను దర్శించుకున్న ఎపి హైకోర్టు చీఫ్ జస్టిస్ దంపతులు

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా

# వినతుల స్వీకరణ

- ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరించాలి
- అర్జీలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు
- వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారం చూపాలి

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.


4 లో

# ఇబ్రహీంపట్నంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం




**ఇబ్రహీంపట్నం , జూలై 27 (మనం న్యూస్):** అయ్యా నా పొలం వేరే వ్యక్తి ఆధార్ కార్డు నెంబర్ తో రెవెన్యూ రికార్డులలో నమోదయిందీ, నాకు రైతు భరోసా డబ్బులు పడడంలేదని రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేసిన ఓ రైతుకు ఎండార్స్ మెంట్ పేరుతో నిర్లక్ష్యంగా సమాధానం పంపారు ఇబ్రహీంపట్నం రెవెన్యూ అధికారులు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం తహసీల్దారు కార్యాలయం అంటేనే అవినీతికి చిరునామా అనే ప్రతీతి ఉంది. గతంలో పలు మార్లు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగిన వారికి తగిన సమాచారం ఇవ్వడానికి తమ వద్ద పలు రకాల రికార్డులు లేవంటూ సమాదానాలు పంపిన సందర్భాలు లేకపోలేదు. తాజాగా మండలంలోని త్రిలోచనాపురానికి చెందిన జమ్ముల శేషు కుమారి అనే ఓ మహిళా రైతు భూమికి రైతు కిసాన్ డబ్బులు తమ బ్యాంకు ఎక్కౌంటులో జమ కాలేదని అడంగల్ ఆధార్ సీడింగ్ చేసే ప్రక్రియలో తన పేరుకు బదులుగా మాదాల సుబ్బారావు అనే వ్యక్తి పేరు తప్పుగా నమోదు అయిందని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బాదితురాలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఎన్ టిఆర్ 202507142535 అనే నెంబరుతో ఆర్జీ పెట్టుకున్నారు. అయితే ఎటువంటి విచారణ చేయకుండానే మాదాల సుబ్బారావు అనే వ్యక్తి త్రిలోచనాపురంలో నివశించడం లేదనీ, సుబ్బారావు ఆధార్ నెంబర్ ను బాదితురాలు స్వయంగా విచారణ చేసి తమకు తీసుకుని వచ్చి ఇస్తే సమస్య ను పరిష్కారం చేస్తామంటూ ఎండార్స్ మెంట్ ఇచ్చి ఆర్జీ ని ముగించారని బాదితురాలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సుబ్బారావు ఆధార్ నెంబర్ ఎక్కడ దొరుకుతుందో ఏమిటో అర్దం కాక తన పొలం వేరే వ్యక్తి ఆదార్ తో లింక్ అవడం పట్ల తీవ్ర ఆంధోళన చెందుతుంది. అయితే ఇదంతా ఆమ్యా ఆమ్యాల రెవెన్యూ అధికారులు బాదితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లంచం ఇచ్చిన వారికి పరిష్కారం, ఇవ్వని వారికి ఎండార్స్ మెంట్ అనే తీరులో రెవెన్యూ అధికారుల దందా నడుస్తుందనే వాదనలు లేకపోలేదు. ఈ పిర్యాదులో విఆర్వో స్థాయి అధికారి నుండి తహసీల్దారు స్థాయి వరకు ఆమ్యా ఆమ్యాల డిమాండ్ కొనసాగుతుందనే ఆరోపణలు లేకపోలేదు. జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న ఆర్జీదారుల సమస్యలను పరిష్కరించకుండా ఈవిధమైన దందాలకు పాల్పడడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**కోడూరు, జూలై 27(మనం న్యూస్):** ప్రతి ఒక్క వాహనదారుడు వాహన నిబంధనలను తప్పనిసరిగా తెలుసుకోవాలని అతివేగంగా వాహనాలు నడపవద్దని కోడూరు ఎస్సై కే. చాణిక్య అన్నారు. ఆదివారం కోడూరు ప్రధాన సెంటర్ తో పాటు పలు చోట్ల వాహనాలను తనిఖీలు నిర్వహించి, పెండింగ్ చలానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చాణిక్య మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనదారులు వారి యొక్క వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలను కూడా దగ్గర పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మద్యం తాగి ఎవరు కూడా వాహనాలు నడపవద్దని అన్నారు. ట్రైన్ ఎస్సై సిహెచ్ దివ్య ప్రకాష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఐస్ క్రీమ్ వితరణ



**ఉయ్యూరు జులై 27(మనం న్యూస్):** మధు తల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బైపాస్ రోడ్ లో పేదలకు ఐస్ క్రీమ్ పంపిణీ చేశారు. బంక పానకాలరావు సరోజినీ దంపతులు తల్లి గారి జ్ఞాపకార్థం ఆవిడకి ఇష్టమైన ఐస్ క్రీమ్ ను పేదలకు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి దానికి ఏజ్ అండ్ ఎస్ జి కళాశాల డైరెక్టర్ జిజేపి వినయ్ కుమార్, ఉయ్యూరు వాకర్ అసోసియేషన్ అడ్జస్ట్ లు అధ్యక్షులు ఎస్ కే సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**చందర్లపాడు ,జూలై 27(మనం న్యూస్):** మండలం లోని ముప్పాళ్ళ గ్రామం లో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు ఆదివారం గ్రామ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ నల్లని రవి కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమమునకు కూటమినేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరైనారు. ఈ సందర్భంగా నల్లని రవి కుటుంబ సభ్యులతో కలిసి కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చందర్లపాడు మండల నాయకులు కోట వీరబాబు ,ఉన్నం నరసింహారావు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోశారు

- **ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు**




**విజయవాడ సెంట్రల్, జూలై 27 (మనం న్యూస్):** నిరుద్యోగ యువతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోసారని, ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని , ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ విజయవాడ నగర ముఖ్య నాయకుల సమావేశం దాసరి భవన్ లో విజయవాడ నగర అధ్యక్షుడు కంచర్ల భార్గవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు సూపర్ సిక్స్ అమలు చేస్తాం ,నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు. వీటితో పాటుగా ఇచ్చిన వివిధ 143 ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలని , నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగం, ఉపాధి కల్పించాలని కోరారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని, ఉద్యోగాల కోసం ఏ దేశాలకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లవలసినటువంటి పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యువతకు రానివ్వనని ఇంటి దగ్గరే కూర్చుని పని చేస్తే ( వర్క్ ఫ్రం హోం) లక్షలు సంపాదించేలా చేస్తానని, ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తానన్నారని, అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడుస్తుందని నాలుగు లక్షల ఉద్యోగాలు ఎటుపోయాయో చెప్పాలన్నారు, ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ముసలి కన్నీరుకారుస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతి జిల్లాలో ఐటీ పరిశ్రమలు పెడతాను ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేస్తానని ప్రకటనలే తప్ప ఏ జిల్లాలో కూడా ఏర్పాటు చేయలేదన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులు ఉద్యోగ కల్పన చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను , తెలియజేస్తూ యువతుల్లోకి ఏఐవైఎఫ్ విస్తృతంగా వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఆగస్ట్ 1,2 తేదీలలో జగ్గయ్యపేటలో జరిగే జయప్రదం చేయాలని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఎఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందని, రాష్ట్రంలో 18 నుండి 50సంవత్సాల మధ్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56లక్షల మందిఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షలమంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- **విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ, జూలై 27 (మనం న్యూస్):** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# విజయవాడ 45వ డివిజన్ వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవం



**విజయవాడ పశ్చిమ, జూలై 27 (మనం న్యూస్):** స్థానిక 45వ డివిజన్ రోటరీ నగర్ వద్ద స్థానిక డివిజన్ ఇంచార్జ్ సరగడ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు అంగరంగ వైభవంగా 45వ డివిజన్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలోకి ముఖ్య అతిధిగా ఎన్టీఆర్ జిల్ పార్టీ పార్లమెంట్ అబ్జార్వర్, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని 45వ డివిజన్ నూతన వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు వైయస్ ఆర్ విగ్రహానికి పూలవమాలు వేసి నివాళులార్పించారు అనంతరం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పేరుతొ 45వ డివిజన్ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. బాబు మోసాలను, ప్రజలకు ఇచ్చిన బాండ్లు, వైయస్ జగన్ ప్రెస్ మీట్ ని టివిలో చూపించారు. ఇంటింటికి క్యూ ఆర్ కోడ్ తో వెళ్లి ప్రజలతో ఆ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి కూటమి మోసాలను వివరించాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ ని ఆవిష్కరించారు.

# నివాళులు అర్పిస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా



**విజయవాడ సెంట్రల్, జూలై 27 (మనం న్యూస్)** టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు అన్నారు. స్థానిక 30వ డివిజన్ కు చెందిన సీనియర్ కార్యకర్త సాయి, తండ్రి లక్కీశెట్టి శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆయన తనయులు సిద్దార్థ,రవితేజ ఆదివారం టీడీపీ శ్రేణులతో కలసి శ్రీనివాసరావు పార్థివ దేహానికి నీవాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకి సానుభూతిని తెలియజేశారు.

# కొండపర్వ లో సుపరిపాలనలో తొలి అడుగు



**విసన్నపేట, జూలై 27 (మనం న్యూస్):** విసన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు 4.1 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం పాల్గొని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాయల సుబ్బారావు , మాజీ అధ్యక్షుడు మట్టా వేణుగోపాల్ , దుర్గగుడి డైరెక్టర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు (బుడ్డయ్య), స్థానిక నాయకులు సిహెచ్ రాజేంద్రప్రసాద్, కొంగల శ్రీనివాసరావు, పులపాక శ్రీనివాసరావు, అబ్బినేని మల్లి పాల్గొన్నారు.

# పశువుల యజమానులకు అవగాహన సదస్సు

- **బందరు డీఎస్పీ చప్పిడి రాజా**



**మచిలీపట్నం, జులై 27(మనం న్యూస్):** బందరు డిఎస్పీ సి హెచ్. రాజా ఆధ్వర్యంలో బందరు పట్టణ పశువుల యజమానులతో స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు పశువుల యజమానులతో డీఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో రోడ్లపై విచ్చలవిడిగా పశు సంచారం ఉందని, దానివలన అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణీకులు, వాహన దారులు తీవ్రంగా గాయాలు పాలవుతున్నారని ఒక్కోసారి చనిపోవడం కూడా జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ చొరవతో బందరు పోర్టు మరియు ఇతర అభివృద్ధి పనులతో బందరు పట్టణ సుందరీకరణ కార్యక్రమం జరగబోతుందని అలాంటి సమయంలో రోడ్లపై పశు సంచారం వలన మన ప్రతిష్ఠ మసక మారుతుందని అన్నారు.త్వరలో పోలీసు శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ మరియు పశు సంవర్ధక శాఖ కలిసి సంయుక్తంగా ఒక కార్యక్రమం నిర్వహించబోతున్నామని ఇకపై బందరు పట్టణంలో విచ్చలవిడి పశు సంచారం సహించేది లేదని, ఇందుకు పశు యజమానులు సహకరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలిన యజమానులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసి చట్టప్రకారం వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇచ్చి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నున్న రాజు మరియు ట్రాఫిక్ ఎస్ఐ లు బాలాజీ, వెంకటేశ్వరావు, రామశాస్త్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా నాగ సత్యమ్మ అమ్మవారికి బోనాలు ఉత్సవం





**జగ్గయ్యపేట, జులై 27 (మనం న్యూస్):** జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని వైజాగ్ స్టీల్ ప్లాంట్ మైండ్స్ వద్దగల శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి కి స్టీల్ ప్లాంట్ జేఎల్ఎం కాలనీవాసులు అట్టహాసంగా బోనాలను సమర్పించారు. శ్రావణ మాసం మొదటి ఆదివారాన్ని పురస్కరించుకొని జేఎల్ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జేఎల్ఎం అధికారులు ఉద్యోగులు ప్రముఖులు సమీప గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవంగా బోనాలను సమర్పించారు. శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్, సంపత్ జానకి రాము ల ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు పూజలను నిర్వహించారు. అనంతరం జేఎల్ఎం డీజీఎం మైన్స్ మాధవరం ఇంచార్జ్ ,బి యు వి ఎన్ రాజు దంపతులు, పూర్వ ఉద్యోగి జేవిఎస్ డి ప్రసాద్ దంపతులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం డప్పు వాద్యాలు అమ్మవారి నామస్మరణల మధ్య బోనాల సమర్పణ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జేఎల్ఎం ఉద్యోగ ప్రముఖులు, అధికారులు, పూర్వ ఉద్యోగులు, జేఎల్ఎం నుంచి బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళ్ళిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారి బోనాల మహోత్సవంలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సమీప గ్రా మాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# అబ్దుల్ కలాంకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, జులై 27 (మనం న్యూస్):** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న కలాం విగ్రహానికి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలాం గారి జీవిత మార్గాన్ని స్మరించుకోవడం, యువతకు ఆయన సందేశాలను చేరవేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే రాజగోపాల్ అన్నారు. డాక్టర్ కలాం సామాన్య కుటుంబంలో జన్మించి, అశేషమైన కృషి, పట్టుదల, విద్యార్జన ద్వారా దేశపు శాస్త్ర, సాంకేతిక రంగాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. ఆయన పర్యావరణం, విద్య, యువత అభివృద్ధి పట్ల చూపిన చిత్తశుద్ధి అసాధారణం. ప్రధానంగా యువతలో కలలు కనడం, వాటిని నిజం చేసుకోవడం అనే నమ్మకాన్ని నూరిపోశారు. ప్రతి విద్యార్థి డాక్టర్ కలాం గారి జీవితాన్ని అధ్యయనం చేయాలి. కలలు కనే సాహసం కలిగి ఉండాలి. వాటిని నిజం చేయడానికి కృషి చేయాలి. అని అన్నారు.భారత దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలన్న కలాం కలను సాకారం చేయడమే మన బాధ్యత. ఆయన చూపిన మార్గం ద్వారా నడుస్తేనే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతాం అని ఎమ్మెల్యే రాజగోపాల్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 'మిస్సైల్' ప్రాజెక్ట్, 'ఇండియన్ స్పేస్ ప్రోగ్రాం'లపై కలాం భాగస్వామ్యాన్ని, భారత రాష్ట్రపతిగా ఆయన నిర్వహించిన నిస్వార్థమైన సేవలను కూడా గుర్తు చేశారు.అంతేకాకుండా, 'విజన్ 2020', 'ఇగ్నైటెడ్ మైండ్స్' వంటి గ్రంథాల ద్వారా కలాం యువతకు అందించిన బోధనలను ప్రతి యువతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కలాం జీవిత చరిత్ర అంటే కేవలం ఒక శాస్త్రవేత్త గాథ మాత్రమే కాదు అది లక్షలాది భారతీయులకు ప్రేరణనిచ్చే ఉద్యమం అని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, వార్డు కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు మరియు నాయకులు నూకల బాలకృష్ణ, వెల్ది శ్రీనివాసరావు, నోముల రఘు, నలజాల రామకృష్ణ, పూసల పుల్లారావు, మెట్టెల రమణ, పితాని హరినాథ్, నున్న సాయి, సత్య తదితరులు పాల్గొన్నారు.

# నల్లజాల వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి



- **జనసేన జిల్లా అధ్యక్షులుసామినేని ఉదయభాను**

**జగ్గయ్యపేట జులై 27 మనం న్యూస్:** వత్సవాయి మండలం తాళ్లూరు గ్రామ సీనియర్ నాయకులు, ఉపసర్పంచ్ నలజాల వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం తాళ్లూరు గ్రామం నందు జరిగిన వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి సా మినేని ఉదయభాను హాజరై వారి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, గాదెల రామారావు, పొదిలి లక్ష్మీనారాయణ, భూక్య రాజ, రమాకాంత్, వి ఎన్ రెడ్డి, అడ్వకేట్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# లక్షల రూపాయల ప్రజాధనం వృథా

- **పట్టించుకోని విద్యా శాఖ**



**మచిలీపట్నం, జులై 27(మనం న్యూస్):** గత ప్రభుత్వ హయంలో నాడునేడు కార్యక్రమం నిర్వహించి ఈ కార్యక్రమంలో భాగంగా స్కూళ్ల లోని విద్యార్థులకు శుద్ధి చేసిన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో లక్షలు ఖరీదు చేసే వాటర్ ప్లాంట్ మెటీరియల్ అందజేసింది.ఈ వాటర్ ప్లాంట్ మెటీరియల్ ను కొన్ని స్కూళ్ళ ల్లో బిగించుకొని ఉపయోగిస్తుండగా కొన్ని స్కూళ్ళలో ఇప్పటివరకు కనీసం ప్యాకింగ్ కూడా ఓపెన్ చేయలేదని తెలుస్తుంది. బందరు రూరల్ తుమ్మలపాలెం గ్రామంలోని మండల పరిషత్ హై స్కూల్ లో సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు వినియోగంలో పెట్టలేదని దానివలన మెటీరియల్ తుప్పుపట్టిపోతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా వాటర్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకువస్తారా లేక మండలంలో ఎక్కడైనా ఎక్కువమంది పిల్లలు ఉన్నచోట దీనిని బిగించి వినియోగంలోకి తెస్తారా అని ప్రశ్నిస్తున్నారు. వాటర్ ప్లాంట్ బిగించి విద్యార్థులకు శుద్ధి చేసిన మంచి నీరు అందించాలని స్థానికులు కోరినప్పటికీ మెషిన్ రిపేరులో ఉంది అని చెప్పడంతో (ఇంకా బిగించకుండానే) స్థానికులు అవాక్కవుతున్నారు

# అబ్దుల్ కలాం ఆజాద్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

- **వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు**



**జగ్గయ్యపేట జులై 27 మనం న్యూస్:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా,మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు నేతలు కార్యకర్తలతో కలసి అబ్దుల్ కలాం విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు, జీవితాంతం దేశ ప్రతిష్టకోసం తపించిన దేశభక్తుడు, భారత మాజీ ప్రథమపౌరుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. , అబుల్ కలాం ఆజాద్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు డా. ఏపీజే అబ్దుల్ కలాం అని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర చేనేత విభాగం అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠం రావు, నియోజవర్గ ఎంప్లాయిస్ విభాగ అధ్యక్షులు దర్శి వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ వాలంటీర్ విభాగ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ భాష, మాజీ మార్కెట్ యాడ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, సంపంగి గోపాలకృష్ణ, దేవర శెట్టి వీరాంజనేయులు, మారిశెట్టి అనిల్, ప్రవీణ్, చల్లా ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నలజాల వెంకటేశ్వర్లు చిత్రపటం వద్ద తన్నీరు నాగేశ్వరరావు నివాళులు

వ చ్చవాయి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత నల్లజాల వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని నల్లజాల వెంకటేశ్వర్లు చిత్రపటం వద్ద పూ లమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) నేతలు గుత్తా శంకర్రావు బొల్లా రామకృష్ణ నల జాల బుజ్జి పసుపులేటి సత్య శ్రీనివాసరావు పెంటి శ్రీనివాసరావు మండల శ్రీనివాస గౌడ్ వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి నర్మనేని వెంకటేష్ తదితర నేతలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

- **కంటి వైద్య నిపుణులు భానుమూర్తి**



**మచిలీపట్నం, జులై 27(మనం న్యూస్):** సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. సందర్భంగా ఆదివారం అరిసేపల్లి,చిట్టిపాలెం గ్రామం లో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 140 మంది పరీక్షలు చేయించుకోగా 15మంది కి కంటి ఆపరేషన్లు అవసరం వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ అవసరమైన రోగులకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రిఫర్ చేశారు, ఉచిత కళ్లజోళ్లు రోగులకు పంపిణీ చేశా. దీనిలో భాగంగా ప్రముఖ ప్రభుత్వ కంటి వైద్య నిపుణుడు, ప్రభుత్వ సర్వజన వైద్య శాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ భానుమూర్తి పాల్గొని రోగులను పరీక్షించి, ఉచిత సేవలు అందించారు ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ పోతుకూరి ఆంజనేయులు,సమితి సేవాదళ్ సభ్యులు,చిట్టి పాలెం సర్పంచ్ రత్తయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ అవగాహన సదస్సు




**మచిలీపట్నం జులై27 (మనం న్యూస్):** రైల్వే స్టేషన్ సమీపం లొని మన కన్వెన్షన్ హాల్ లో జరిగిన జిల్లా అసోసియేషన్ మొదటి సర్వసభ్య సమావేశం, ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ పై అవగాహన సదస్సు లో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా ,అసిస్టెంట్ డైరెక్టర్ కోట అనిల్ కుమార్ మాట్లాడుతూ నిషేదిత ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ నియంత్రణపై కట్టుదిట్ట మయిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి తదితర మత్తు పదార్ధాలను అరికట్టిన నేపథ్యంలో మత్తు కలిగించే వివిద మందులకు మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్నారని ఆయన పెర్కొన్నారు. ప్రిస్కిప్షన్ లెకుండా ఇటువంటి మందులు విక్రయించరాదని మెడికల్ షాపులకు ఆయన సూచించారు ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ నియంత్రణలో మెడికల్ షాపులకు సామజిక బాధ్యత ఉందన్నారు ఈకార్యక్రమంలో మచిలీపట్నం డ్రగ్స ఇన్స్పెక్టర్ బొంతు అన్వేష్ రెడ్డి గుడివాడ డ్రగ్స ఇన్స్పెక్టర్ జయలక్ష్మి ,విజయవాడ జోన్ 3 డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ , ఈగల్ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ ఎమ్.వీరాంజనేయులు అసిస్టెంట్ డైరెక్టర్ (రిటైర్డ్) పరుచూరి రాంబాబు కృష్ణా జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షుడు భట్ ,కార్యదర్శి గుప్తా అసోసియేషన్ నగర అద్యక్ష ,కార్యదర్సులు ఉదయగిరి సురెష్ ,మాదిరెడ్డి అంజిబాబు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**పెడన, జులై 27, (మనం న్యూస్):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృత్తివెన్ను మండలం గరిశపూడి పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ పెడన నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూత్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని వివరిస్తారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# యధావిధిగా జరగనున్న పిజిఆర్ఎస్ ప్రోగ్రాం



**మచిలీపట్నం, జులై 27(మనం న్యూస్):** జులై 28వ తేదీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కోరారు.

# జర్నలిస్ట్ ఆరోగ్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హనుమాన్ జంక్షన్;జూలై 27 ( మనం న్యూస్ ):** జిల్లాలోనీ అక్రేడిటేషన్ కలిగిన జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం సద్వినియోగం చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు యమ్.వెంకటేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం పొడిగిస్తూ తాజాగా జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు ఉప సంచాలకులు తెలిపారు.జిల్లాలో అక్రిడిటేషన్లను పొందిన జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రు.1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా ఆయన తెలిపారు.Head of Account: 8342-00-120-01-03-001-001, DDO Code: 2703 0802 003ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ జిరాక్స్ ప్రతులను మచిలీపట్నంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల సమాచార పౌర సంబంధాల శాఖ,ఉప సంచాలకుల కార్యాలయంలో అందజేయాల్సిందిగా ఆయన తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు ఆరోగ్య పథకం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రు.1,250/-, ప్రభుత్వం వాటా రు.1,250/-- ఉందన్నారు. జర్నలిస్టు, భార్య,భర్త,పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు.ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు.జర్నలిస్టు ఆరోగ్య పథకం ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు ఆరోగ్య పథకం ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు ఆరోగ్య పథకం ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్ధేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. కావున అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ సెంట్రల్, జూలై 27 (మనం న్యూస్):** ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుత ందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అం దుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదార ులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని, నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి సాధ్యం

- **టిడిపి యువ నాయకుడు కేశినేని వెంకట్**



**విజయవాడ పశ్చిమ, జూలై 27 (మనం న్యూస్)** పశ్చిమ నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారు. ప్రజలు చాలామంది కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనీ, అందరికీ కళ్లు ప్రధానమనీ, వాటిని చాలా జాగ్రత్త పరిరక్షించుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు టిడిపి యువ నాయకుడు కేశినేని వెంకట్ అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని గణపతిరావురోడ్ లో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి టిడిపి యువ నాయకుడు కేశినేని వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవానికి హాజరయిన కేశినేని వెంకట్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కేశినేని వెంకట్ ను మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ముస్లిం సంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. ముందుగా కేశినేని వెంకట్ నాయకులతో కలిసి టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరానికి హాజరైన ప్రజలతో కేశినేని వెంకట్ మాట్లాడి వారు ఇబ్బంది పడుతున్న కంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అందరితో పాటు కేశినేని వెంకట్ కూడా ఈ శిబిరంలో కంటి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ ఫేనిక్స్ ఫౌండేషన్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైపు శిబిరం ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. ఫినిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి రాకేష్ మాట్లాడుతూ ఈ ఐ క్యాంప్ లో 250 మందికి పైగా ప్రజలు పరీక్షలు చేయించుకోగా, వీరిలో 30 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సిన అవసరం వుందన్నారు. ఆ 30 మందికి కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పెదకాని లోని శంకర్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేయించటం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్రీ ఐ క్యాంప్ లో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఉచితంగా ముందులు అందించటం జరిగిందన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ఎపి హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ దంపతులు



**విజయవాడ పశ్చిమ, జూలై 27 (మనం న్యూస్)** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సతీ సమేతంగా ఆదివారం నాడు అమ్మవారి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి కే సీనానాయక్, కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, మేళ తాళముతో పేద పండితులు అర్చకులు తో పాటుగా ఘనంగా అమ్మవారి దర్శనం చేయించి అమ్మవారి చిత్రపటం, పట్టు వస్త్రములు, ప్రసాదములు ఇచ్చి వేద ఆశీర్వదినం జరిపించారు. అనంతరం కుటుంబం భక్తి శ్రద్ధలతో మల్లేశ్వర స్వామి ఆలయము, అద్దాల మండపము కూడా దర్శించి తరించారు. జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ దంపతులు ఇంద్రకీలాద్రి కొండపైన ఉన్నంతసేపు ఆలయ విశిష్టత అమ్మవారికి జరిగే నిత్య పూజలు ,ఆలయ అభివృద్ధి గురించి కార్యనిర్వాహణాధికారి వారి వద్ద నుండి పూర్తి వివరములు తెలుసుకొని అభినందనలు తెలిపారు.